# ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 05-10-2025 పేజీలు : 5




## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**బిజెపి మండల నాయకులతో విస్తృతస్థాయి సమావేశం**

**పాల్గొన్న డాక్టర్ కాళీ ప్రసాద్ రావు**

హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):

హనుమకొండ వజ్ర గార్డెన్ లో పరకాల నియోజకవర్గంలోని అన్ని మండలాల బిజెపి అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. మిగతా 4లో...




# పత్తికి మద్దతు ధర దక్కేనా..?

వరంగల్, అక్టోబరు 4: పత్తి పంట సీజన్ ప్రారంభమైంది. మార్కెట్‌కు పత్తి రావడం ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది పత్తికి మద్దతు ధర 8110 రూపాయలుగా నిర్ణయించింది. అకాల వర్షాలతో చేతికి వచ్చే పత్తి పంట తడిసి ముద్దవుతుంది. తేమ శాతం అధికంగా ఉండడం, పత్తి మసక బారి పోతుండడంతో వ్యాపారులు క్వింటాల్‌కు గరిష్టంగా 6,200, కనిష్టంగా 4,500 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో పత్తి రైతులు తీవ్రంగా నష్ట పోయే అవకాశం ఉంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రాల జాడ కానరావడం లేదు. ప్రతి ఏటా అక్టోబరు మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయి. ఇప్పటి వరకు వాటి ఊసే లేకపోవడంతో ప్రభుత్వ మద్దతు ధర దక్కుతుందో లేదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా అక్టోబరు మొదటి వారంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయి.

## గ్రామాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు

-సభలు సమావేశాల కోసం తహసీల్దార్ నుంచి అనుమతి పొందాలి

-పంచాయతీ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో శాంతియుతంగా నిర్వ హించుకుందాం

-పర్వతగిరి సిఐ బి.రాజగోపాల్ సంగెం ఎస్సై వంశీకృష్ణ



4



## ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :

జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల కోసం ఏకశిల బిఈడి కాలేజ్, ఏబీవీ, విబిఐటి కాలేజీలను, జనగామ మండలం సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం కోసం స్థానిక గౌతమ్ మాడల్ స్కూల్ ను డిసిపి మిగతా 3లో...

## మండలంలో సాధారణ స్థానిక ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష.



**నల్లబెల్లి /అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి ):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం 2వ సాధారణ స్థానిక ఎన్నికలు%-%2025 ఏర్పాట్లపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి పసరగొండ రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఏ. దేవేందర్ పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి స్థాయిలోచేసుకోవాలనిసంబంధితఅధికారులకుఆదేశించారు.సమావేశంల లో తహాశీల్దార్ ముప్పు . కృష్ణ, ఎస్సై వి. గోవర్ధన్, ఏ ఈ పి ఆర్. యం.డి అమీర్ సల్మాన్, సూపరింటెండెంట్ యం.డి అబిద్ ఆలీ, అలాగే గ్రామ పంచాయతీ అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న గుర్రపు నాగరాజు గౌడ్



**టేకుమట్ల అక్టోబర్ 4 ప్రజాజ్యోతి న్యూస్ :**
భారతీయ జనతా పార్టీ టేకుమట్ల మండల నాయకులు శ్రీపతి రవీందర్ గౌడ్ వారి మనవడి మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని చిరు కానుక అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్.వారి వెంట మాజీ బీజేవైఎం మండల అధ్యక్షుడు పంజాల కుమార్ గౌడ్, మరియు మండల నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**టేకుమట్ల అక్టోబర్ 4 ప్రజాజ్యోతి న్యూస్:**
మండలంలోని దుబ్యాల గ్రామంలో మాజీ సర్పంచ్ బిళ్ళకంటి ఉమేందర్ రావు తల్లి సుగుణమ్మ అనారోగ్యం తో మరణించినారు.వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి.అలాగే మండలంలో ని రామకిష్టాపూర్(టి) గ్రామంలోని బందెల వెంకటేష్,రాజేందర్ ల తల్లి సమ్మక్క అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసినారు.వారివెంటమాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి,మాజీ ఎంపీటీసీ ఆది రఘు, ముఖ్య నాయకులు బందెల నరేష్, కొలిపాక రాజయ్య, ఉద్దమారి మహేష్, పోతనవేణి ఐలయ్య, ఒరంగంటి సధాకర్, మారం లింగారెడ్డి, నానవేణి కుమార్, రవీందర్,శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ

**పాలకుర్తి అక్టోబర్ 04/ ప్రజా జ్యోతి /**
రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని వావిలాల, కొండాపురం ఎంపీటీసీ ల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు ఐక్యతగా పనిచేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల కరెంటు మాఫీ, సన్న బియ్యం , ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్, ఎర్రబెల్లి రాఘవరావు, గంగు



కృష్ణమూర్తి, గడ్డం యాక సోమయ్య, కారు పోతుల శ్రీనివాస్, ఇట్టే శ్యామ్ సుందర్ రెడ్డి, చిలివేరి కృష్ణమూర్తి, యాకంతారావు, ఎండి మదర్, జలగం కుమార్, కిషన్ నాయక్, హరిలాల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు పురుగు మందుల వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు శిక్షణావగహన

### సి ఐ పి ఎం సి హైదరాబాద్ ఇన్చార్జి సునీత

**పాలకుర్తి అక్టోబర్ 04/ ప్రజా జ్యోతి/**
కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రైతుల కు ప్రత్తి, ఇతర ఖరీఫ్ పంటల లో సమగ్ర సస్య రక్షణపై సీఐపిఎంసి హైదరాబాద్ ఇన్చార్జి సునీత ఆధ్వర్యంలో శనివారం రైతులకు రెండు రోజులు శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం లో ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సునీత, వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ శంకర్, బసవన్నప్ప, వ్యవసాయ సహాయ సంచాలకులు పరశురాం, మాట్లాడుతూ వ్యవసాయము లో పంట మార్పిడి ఎరా పంటలు మిత్ర పురుగులు విత్తన శుద్ధి ఉపయోగాలు గురించి అవగాహన కల్పించాడం జరిగిందన్నారు. పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణకు పాటించవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి వివరించామని తెలిపారు. మిత్ర పురుగులు గురించి ఎన్ పి ఎస్ ఎస్ అనే మొబైల్ యాప్ ను సస్యరక్షణలో ఏ విధంగా వాడాలో



తెలిపామని, రైతులు ఐపిఎం పద్ధతులు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో లింగకర్షణ బుట్టలు పెట్టి వాటి వాడగానే రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శరత్ చంద్ర, వ్యవసాయ విస్తరణ అధికారి రాధిక, పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ ఓటమిలో ప్రజల తప్పేం లేదు

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్

**పాలకుర్తి అక్టోబర్ 04 / ప్రజా జ్యోతి /**
అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఓటమిలో ప్రజల తప్పేం లేదని కెసిఆర్ మీద ద్వేషం పెంచి ప్రజలం మనసు మార్చారని మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం మండలం లోని మల్లంపల్లి ఎంపీటీసీ క్లస్టర్ హట్యా తండాలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో నవీన్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్షని,స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అయిందని, పార్టీ గెలుపుతో ప్రజలకు అన్యాయం జరిగిందని, రాబోయే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాటోత్



మహేందర్, మల్లంపల్లి ఎంపీటీసీ ఇన్చార్జి రవివర్మ, అజ్మీరా వెంకన్న, శ్రీను, రవి, అశోకు, యాకు, నాగుల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృ వియోగం

**నర్సంపేట/ప్రజాజ్యోతి:**
నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, దొంతి రాంరెడ్డి , దొంతి భగవాన్ రెడ్డి, దొంతి విష్ణువర్ధన్ రెడ్డి తల్లి గారైన కీర్తిశేషులు దొంతి కాంతమ్మ నేడు పరమపదించారు.. వారి ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ. ఈ



రోజు రాత్రి 09 గంటల నుండి ఎమ్మెల్యే స్వగృహం హన్మకొండ నందు ప్రజల సందర్శనార్థం వారి పార్థివ దేహాన్ని అందుబాటులో ఉంచడం జరుగును, ఆదివారం రోజున మధ్యానం 12 గంటలకు పద్మక్షమ్మ గుట్ట నందు గల స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించబడును.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**బిజెపి మండల నాయకులతో విస్తృతస్థాయి సమావేశం**

**పాల్గొన్న డాక్టర్ కాళీ ప్రసాద్ రావు**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):** హనుమకొండ వజ్ర గార్డెన్ లో పరకాల నియోజకవర్గంలోని అన్ని మండలాల బిజెపి అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలవడానికి ప్రతీ కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని పార్టీ విజయమే ప్రజా అభివృద్ధికి దారి తీస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మరావు మాజీ జిల్లా అధ్యక్షులురాలు రావు పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసురు విజయ్ చెందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు



ప్రసాద్, సీనియర్ నాయకులు మంద ఐలయ్య, కన్నబోయిన రాజయ్య యాదవ్, వంగల సమ్మిరెడ్డి,మండల అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో 'కాంగ్రెస్ బాకీ కార్డు' బ్రహ్మాస్త్రం

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ**



**దామెర, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** రానున్న ఎంపిటిసి, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కోగిల్వాయి, సింగరాజుపల్లి, వెంకటాపూర్, ల్యాదెల్ల, దామెర, ఒగ్లాపూర్, తక్కళ్లపహాడ్, ముస్త్యాలపల్లి, దమ్మన్నపేట, దుర్గంపేట గ్రామాల్లో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలకు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముదిగొండ కృష్ణమూర్తి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా గండు రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వం ప్రజలకు అమలు చేయని పథకాలపై 'కాంగ్రెస్ బాకీ కార్డు' చూపించి, ప్రత్యర్థి పార్టీలను ఓడించాలి. స్థానిక ఎన్నికల్లో ఇది బిఆర్ఎస్‌కు బ్రహ్మాస్త్రం అవుతుంది. ప్రజల్లో ప్రభుత్వ వైఫల్యాలను చర్చకు తీసుకెళ్లి, బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి" అని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో మాజీ ఎంపీపీ కాగితాల శంకర్, మాజీ వైస్ ఎంపీపీ జాకీర్అలీ, మాజీ జడ్పీటీసీ గరిగె కల్పనకృష్ణమూర్తి, పోలం కృపాకర్ రెడ్డి, దాడి మల్లయ్య, దామెరువుల శంకర్, నేరెళ్ల కమలాకర్, పున్నం సంపత్, కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి, హింగె శ్రీనివాస్, పాండవుల భిక్షపతి, బత్తిని రాజుయాదవ్, కిన్నెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుబేర సినిమాకు ప్రాణం పోసిన నందకిషోర్ పాటలు

**సినీ రంగంలో నందకిషోర్ మరింత రాణించాలి**

**కుబేర సినిమా అమ్మ పాట రచయిత నందకిషోర్ కు ఘన సన్మానం**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 04 :** కుబేర సినిమా కు నందకిషోర్ రాసిన పాటలు హైలైట్ గా నిలిచాయని యువ సినీ గీత రచయిత తాళ్ల పల్లి నందకిషోర్ గౌడ్ (నందు) సినిమా రంగంలో మరింత రాణించాలని భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రేపాక రాజేందర్ అన్నారు. కుబేర సినిమా పచ్చ పచ్చని చేలల్లో పూసేటి పువ్వుల తావుల్లో , అనే పాటతో పాటు నాది, నాది నాది అనె మరొక పాట రాసిన నందకిషోర్ గౌడ్ ను శనివారం గణపురం మండల కేంద్రంలోని అతని నివాసంలో పాటల రచయిత, సింగర్ బ్రహ్మచారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుబేర సినిమాలో రెండు పాటలు రాసిన నందకిషోర్ గౌడ్ కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని అతను గణపురం వాసి కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. నందకిషోర్ రాసిన అమ్మ పాట కుబేర సినిమాకు హైలైట్ గా నిలిచిందన్నారు. రాబోయే రోజుల్లో సినిమా రంగంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నందకిషోర్ తోపాటు వారి తల్లిదండ్రులైన తాళ్లపల్లి సదానందం గౌడ్ విజయ దంపతులను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్నేని ఉపేందర్ రావు, బోనాల రాజమౌళి, బొల్లం జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏటిఎల్ ల్యాబ్ తో విద్యార్థులకు సాంకేతిక శిక్షణ

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** అటల్ టింకరింగ్ ల్యాబ్ నేటి విద్యార్థులల్లో శాస్త్రీయ, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఎంతో దోహద పడుతుందని తరిగొప్పుల మండల విద్యాశాఖధికారి నెల్లుట్ల జానకి అన్నారు. శనివారం స్థానిక పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాలలో నూతన హంగులతో రూపొందించిన భౌతికశాస్త్రం ప్రయోగశాలను సందర్శించిన అనంతరం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి ఇలాంటి ప్రయోగశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారివేద మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రయోగశాలను ఉపయోగించుకొని వీలైనన్ని నూతన సాంకేతిక ప్రాజెక్టులను రూపొందించి వాటికి పేటెంట్ సాధించే దిశలో అడుగులు వేయాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి వారిని అభినందిచారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాలేపు విజయ, యేల నరేందర్, గణిత శాస్త్రం గాదె జోసెఫ్ బేబీ, యూసుఫ్, ఆంగ్లం ఉపాధ్యాయులు టి. పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు

**-సభలు సమావేశాల కోసం తహసీల్దార్ నుంచి అనుమతి పొందాలి**

**-పంచాయతీ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో శాంతియుతంగా నిర్వ హించుకుందాం**

**-పర్వతగిరి సిఐ బి.రాజగోపాల్ సంగెం ఎస్సై వంశీకృష్ణ**

**సంగెం,అక్టోబర్04(ప్రజాజ్యోతి):** గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కఠిన భద్రతా చర్యలు చేపట్టామని పర్వతగిరి సిఐ బి.రాజగోపాల్ సంగెం ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. శనివారం రోజున తిమ్మాపూర్,ఎల్గూర్ స్టేషన్, ఎల్గూర్ రంగంపేట,బిక్కోజినాయక్‌తండా,కొత్తగూడెం,గాంధీనగర్,తీగరాజుపల్లి,గ్రామాలలో తిరుగుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలోని ప్రజలను చైతన్యం చేస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎలాంటి ఇల్లీగల్ దందాలుజరగకుండాప్రజలతోమాట్లాడినారు. ఈసందర్భంగావార



ుమాట్లాడుతూ..సభలు,సమావేశాల కోసం తహసీల్దార్ నుంచి అనుమతిపొందాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతీ అంశంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని ఏదైన సమస్య వస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకరావాలన్నారు. సాధారణ పంచాయతీ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో శాంతియుతంగా నిర్వ హించుకుందామని దీని కోసం పోలీసుశాఖ 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శంకర్,అమీర్ బాబా పాషా పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శ

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి అక్టోబర్ 4 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ఉకల్ గ్రామంలో ఇటీవల వివిధ ఆనారోగ్య కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం మండలం లోని ఊకల్ గ్రామంలో జడ కొమురయ్య కాన్గుకూరి సాయిలు,పోలేపాక ఎల్లమ్మ ఇటీవల అనారోగ్య కారణలతో మరణించగా వారి కుటుంబసభ్యులనుపరామర్శించి,



మరియుఅనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న కోమటి యాదగిరి,పాము సుభద్ర గొల్లపల్లి పిచ్చయ్య లనుపరామర్శించినారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు లసురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్ పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 'పేద ప్రజల కష్టాలు'..లో తోడై నిలుస్తున్న యువ నాయకుడు బొమ్మాల శంకర్



**సంగెం,అక్టోబర్04(ప్రజాజ్యోతి):** గత 15 సంవత్సరాలుగా పేదల కష్టాల్లో ఉన్నారు సంగెం మండలంలోని ఎల్గుర్ రంగంపేట గ్రామానికి చెందిన సమాజ సేవకుడు బొమ్మాల శంకర్.నిరుపేద కుటుంబసభ్యులకు మనోధైర్యాన్నిస్తూ వారి కష్టాల్లో తోడుంటూ మేమున్నాము అంటూ..అధైర్యపడొద్దు అండగా ఉంటానని సమస్యలకు ఎదురొడ్డి నిలవాలని అనుకున్న విజయాలను సాధించాలని కుటుంబంలోని యువతి యువకులకు భరోసానిస్తూ నష్టపోయిన కుటుంబాలకు అండగా నిలుస్తున్న యువకిశోరం శంకర్.**ఉమ్మడి వరంగల్ జిల్లా ఉత్తమ యువజన నాయకుడిగా:**నులునులు మీసాలు వచ్చిన నాటి నుండే సమాజ సేవ కోసం ప్రతిక్షణం పరితపిస్తూ యూత్ ఆర్గనైజేషన్ లో నాలుగు సార్లు యూత్ అధ్యక్షుడిగా పని చేసినటువంటి క్రమంలో గ్రామ మండల స్థాయిలలో అనేకమైనటువంటి సమాజ సేవ చేస్తూ గుర్తింపు తెచ్చుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా ఉత్తమ యువజన నాయకుడిగా నెహ్రూ యువ కేంద్రం వారిచే,అప్పటి వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు.**యువ సంకల్ప స్వచ్ఛంద సంస్థతో పేద ప్రజలకు అండగా:**యువ సంకల్ప స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి ఎంతోమంది వృద్ధులకు పేద ప్రజలకు ఆరోగ్య విషయంలో కానీ ప్రభుత్వ కార్యాలయాల్లో కానీ వారికి సంబంధించినటువంటి పనుల విషయంలో ఆరా తీస్తూ మెడికల్ క్యాంపులు గ్రామంలో ఏర్పాటు చేయించి పేదవారు ప్రవేటు హాస్పిటల్లో వైద్యం చేయించుకోరు అని తెలుసుకొని మెడికల్ క్యాంప్ పెట్టించడము వారికి మందుల పంపిణీ చేయించడం,గ్రామము మండలం జిల్లా నలుమూలల ఎక్కడ ఎవరికైనా ఆపద ఉందని తెలిసిన వెంటనే వారి యొక్క స్వచ్ఛంద సంస్థ సభ్యులతో కలిసి కష్టాలను తీర్చే సేవ గుణం కలిగిన యువకుడు.**యువతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ:**యువకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ పెట్టించి వారి నైపుణ్య విలువలు పెంచినటువంటి ఎలుగుర్ రంగంపేట గ్రామ యువకుడు.ఎవరికి ఏ అవసరం ఉన్నా వారి అవసరానికి పరిష్కారం చూపెడుతూ ఎంతోమంది యువతను ప్రవేట్ సెక్టార్లలో ఉద్యోగంలో పెట్టించినటువంటి యువకుడు శంకర్.వారి స్వగ్రామం ఎల్గుర్ రంగంపేట గ్రామంలో మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయించి మహిళలకు వారి కుటుంబానికి ఆర్థికంగా బ్రతకడానికి బాటలు వేసిన ఒక పేదింటి యువకుడు శంకర్.**సొంత గ్రామానికి ఆర్టీసీ బస్సు రావడానికి కృషి:**గ్రామ ప్రజల కష్టాలను గుర్తించి మహిళలకు విద్యార్థులకు వృద్ధులకు రవాణా సౌకర్యం లోపం ఉన్నటువంటి గ్రామంలో కలెక్టర్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ డిపో మేనేజర్ గార్లతో నెలల తరబడి మరి ఆఫీసులో చుట్టూ తిరిగి గ్రామానికి సర్వీసు ఆర్టీసీ బస్సు వేయించిన ఘనత శంకర్ కే దక్కింది.గ్రామంలో మండలంలో కార్మికుల కష్టాలుచూసి పేద ప్రజల తరపున టెక్స్టైల్ పార్కులో అధికారులతో మాట్లాడి ఎంతో ఎంతోమందికి ఉపాధి కల్పించినటువంటి యువకుడు.**రక్తదాన శిబిరాలు:**యువ సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదుల సంఖ్యలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి కొన్ని వేల పేద ప్రజలకు రక్తాన్ని అందించినటువంటి మానవత్వం కలిగిన సగటు మనిషి ఆ యువకుడు.ఆసుపత్రులలో ఎంతోమందికి వారి ప్రాణాల నిలబెట్టినటువంటి ప్రాణదాత యువకుడు జిల్లాలో ఎవరికి రక్తం అవసరం ఉన్నా కూడా మొదటగా గుర్తుకొచ్చే పేరే ఆ యువకుడిది.కరోనా కష్టకాలంలో దారి తెలియక దిక్కు లేక ఆకలితో అలమటిస్తున్నటువంటి యాచకులకు ప్రయాణికులకు వారి యొక్క స్వచ్ఛంద సంస్థ ద్వారా టీం యొక్క సహాయ సహకారాలతో మాస్కుల పంపిణీ సానిటర్ల పంపిణీ జిల్లాలో అనేక చోట్ల చేయడం జరిగింది.వారి గ్రామంలో కరోనా కష్టకాలంలో కరోనా వ్యాధితో బాధపడుతున్న కరోనా బాధితుడికి,వారి కుటుంబాలకు ధైర్యాన్నిస్తూ అధైర్య పడొద్దు అని ధైర్యంగా ఉండాలని చెప్పుతూ వారికి ఇమ్యూనిటీ పవర్ పెంచడానికి మెడికల్ కిట్లు పంచడం జరిగింది.తన యొక్క విప్లమాత్మక నిర్ణయాలను తన కంఠంతో సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాల మీద గ్రామ మరియు మండల జిల్లా స్థాయిలో ఎప్పటికి అప్పుడు ఎదిరిస్తూ పాలనలో ప్రజా ప్రతినిధులకు వారి యొక్క విధులు నిర్వహిస్తూ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించినటువంటి సమాజ సేవ గల యువకుడు శంకర్.**దళిత జాతి కోసం కృషి:**పుట్టిన కులం కోసం జాతి కోసం అనునిత్యం పరితపిస్తూ వారికి సమాజంలో జరిగిన అన్యాయాల మీద అక్రమాల మీద ప్రతిఘటిస్తూ ఎప్పటికప్పుడు తిట్టుకొడుతూ జాతి యొక్క బాగు కొరకు నిరంతరం పోరాడేటువంటి అంబేద్కర్ యొక్క వారసుడిగా దూసుకుపోతున్నటువంటి దళిత జాతి బిడ్డ శంకర్.చదువుకున్నటువంటి జాతి నిర్మూలనలో అద్దంకి దయాకర్,కాలేశ్వరం ప్రకాష్,పెల్లి సుధాకర్ బందెల నాగార్జున నేతృత్యంలో గ్రామ మండల జిల్లా స్థాయిలో పనిచేస్తూ దళిత జాతి మీద సమాజంలో జరుగుతున్న అన్యాయాల మీద చూపుతున్నటువంటి కుల వివక్షల మీద అగ్ర వర్ణ కులాలను ఎదుర్కొంటూ వారి యొక్క ప్రతిపక్ష కుట్రలను తిప్పికొట్టుటలో జిల్లా అధికార ప్రతినిధి గా,కార్యదర్శిగా, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా అనేకమైనటువంటి మండల స్థాయిలో జిల్లా స్థాయిలో విధులు నిర్వహించి పుట్టిన దళిత జాతి కోసం తన గళాన్ని వినిపించిన యువకుడు.తాతల తండ్రుల కాలం నుండి పరిష్కారం కానీ మాల స్మశాన వాటికకుమిట్ట కాలువ మీదవంతెన నిర్మాణం,కొంతమంది సహకారంతో వంతెనను నిర్మించిన దళిత జాతి ముద్దుబిడ్డ శంకర్.దళితుల పేద కుటుంబాలకు 1995సంవత్సరంలో ఇంటి నిర్మాణం కొరకు ఇచ్చిన జాగలను పంచడంలో సుమారుగా 35 సంవత్సరాలనుండి పెండింగ్ లో ఉన్న సమస్యను కొంతమంది సహకారంతో పేద కుటుంబాలకు 37 పాట్లను పంచించిన యువనేత.అంచలంచలుగా ఎదిగి మానవ హక్కుల పరిరక్షణ సంస్థ(హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ నుండి రాష్ట్ర కార్యదర్శిగా)బాధ్యతలు నిర్వహిస్తూ ఎంతోమంది పేద విద్యార్థులకు ప్రైవేటు కళాశాలలో పాఠశాలలలో ఫీజుల గురించి వారి యొక్క కష్టాలను విద్యా సంస్థల యాజమాన్యాన్ని దృష్టికి తీసుకువెళ్లి ఫీజులు రాయితీ విషయంలో ఒప్పించి పేద ప్రజలకు ప్రవేటు విద్య అందించడంలో లేక పాత్ర పోషిస్తున్నటువంటి నిరంతర ప్రజా సేవే లక్ష్యంగా చేసుకొని ముందుకు కొనసాగుతున్న యువకుడు బొమ్మాల శంకర్




# మహిళను చంపుతానని బెదిరించిన వ్యక్తి పై కేసు నమోదు

**ఎస్ఐ రాహుల్ రెడ్డి.... ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 4( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని దూమాల గ్రామానికి చెందిన చేకూరు మంజుల తన గ్రామ శివారులోని హైస్కూల్ ముందు 242 గజాల భూమి ఉంది

ఆ భూమిలో గ్రామపంచాయతీ అనుమతితో ఇంటి నిర్మాణ పనులు ఏర్పాటు చేసుకుంటుండగా అదే గ్రామానికి చెందిన చెరుకు రాజేశం తండ్రి బుచ్చయ్య పాత కక్షలు పెట్టుకొని శుక్రవారం మూడు గంటల ప్రాంతంలో ఇంటి నిర్మాణం చేయకూడదని నానా బూతులు తిడుతూ, చంపుతానని బెదిరించడానికి మంజుల ఎల్లారెడ్డిపేట పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా విచారణ అనంతరం రాజేష్ పై కేసు నమోదు చేసినట్టు ఎల్లారెడ్డిపేట ఏస్తే రాహుల్ రెడ్డి తెలిపారు.

# దసరా సందర్బంగా ఎన్ ఆర్ ఐ కుటుంబన్ని ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 04:**
చాతరాజు పల్లి గ్రామం లో దసరా సందర్భంగా గ్రామ నివాసి చాతారాజు సక్కుభాయ్ రాజయ్య (హెచ్ ఎం) వారికుమారులు చాతారాజు అనిల్ బాబు చాతారాజు సునీల్ బాబు వీరు విరువృత్తిరీత్యా అమెరికా లో స్థిరపడ్డారు.వీరికి మాతృ భూమి మీదిప్రేమతో పుట్టిపెరిగిన ఊరిమీద మమకారం తో గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమంలు చేస్తున్న వీరిని చుట్టూ ప్రక్క గ్రామాలలో పలువురు ప్రశంసిస్తు ప్రతి ఊరిలో ఇలాంటి ఒక్క కుటుంబం ఉంటే ప్రతి ఊరు బాగుంటుందని అన్నారు.వారి పెద్ద కుమార్తె కనుకుంట్ల శ్రీదేవి కోటేశ్వరరావు ముంబాయి వారు వినాయక చవితి సందర్భంగా 50000/-విలువ గల డిజే సౌండ్ భాక్సలు చాతారాజు పల్లి గ్రామానికి బహుమతిగా అందజేశారు.చాతారాజు సక్కుబాయ్ రాజయ్య(హెచ్ ఎం) కుటుంబం సేవాగుణనికి పలువురు గ్రామ ప్రజలు కొనియాడారు.దసరా పండుగకు స్వదేశానికి హన్మకొండ వచ్చినవిషయం తెలుసుకున్న గ్రామస్తులు మాజీ సర్పంచ్ చాతారాజు స్వప్న శ్రీధర్ రావు ద్వారా సంప్రదించి గ్రామానికి రావాలని ప్రజలందరూ కోరగా చాతారాజు అనిల్ బాబు కుటుంబ సభ్యులతో గ్రామానికి వచ్చారు.గ్రామం లో వారికీ డప్పుచాప్పుల్లతో ఘన స్వాగతంతం పలికారు.అనంతరం గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద చాతారాజు అనిల్ బాబు కుటుంబ సభ్యులను గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అందరు కలిసి పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం చాతారాజు అనిల్ బాబు మాట్లాడుతూ మానాన్న గారి ఆశయాలతో గ్రామ అభివృద్ధికి తమ వంతుగా సహాయ పాటుపడుతన్నట్టు తెలిపారు గ్రామస్తులు చూపించిన ప్రేమకు జీవితాంతం గ్రామానికి రుణపడి ఉంటానని తెలిపారు.సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ స్వప్న శ్రీధర్ రావు మాజీ ఉపసర్పంచ్ మహ్మద్ రుకీయ అస్లాం పాషా మంకు జగన్మోహన్ రావు జన్ని నవీన్ కి గ్రామస్తుల కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చాతారాజు స్వప్న శ్రీధర్ రావు,మాజీ ఉపసర్పంచ్ మహ్మద్ రుకీయ అస్లాంపాషా,గ్రామ పెద్దలు చాతారాజు గణపతి రావు,సుధాకర్ రావు,భాస్కర్ రావు,తరుణ్ (అమెరికా)ప్రశాంత్,మంకు జగన్మోహన్ రావు,కాముటం ప్రభాకర్ రావు, ప్రసాదరావు,ఆకునూరి సాంబయ్య,దుస్సా రమేష్,జన్ని నవీన్,చంద్రగిరి హరిదాస్,సత్తెనపల్లి సాంబయ్య,తగరపు జంపయ్య,పశుల రవి,మామిడి రమేష్, జన్ని భద్రయ్య, తదితరులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆడపడుచుల సద్దుల బతుకమ్మ

**మెట్ పల్లి, అక్టోబర్ 4, ప్రజాజ్యోతి:**
పట్టంములోని సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలను కోసుకొచ్చి బతుకమ్మను పేర్చి ఇంట్లో గౌరీమాతను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా నడుమ కోలాటాలు చేస్తూ బతుకమ్మ లను బతుకమ్మ ఘాటు వద్దకి చేర్చారు. మహిళలంతా ఒక్కచోట చేరిన దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు చిహ్నంగా మహిళలు కొలిచే సద్దుల బతుకమ్మ పండుగను పట్టణం లో మహిళలు కన్నుల పండుగలా జరుపుకున్నారు. మహిళలు తంగేడు, గునుగ, పట్టకుచ్చు, తీరొక్క పూలతో అందంగా పేర్చిన మధ్యలో గౌరమ్మను ఉంచిన బతుకమ్మలను గ్రామంలోని ప్రధాన కూడళ్లల్లో ఉంచి బతుకమ్మ, కోలాటాలు ఆడినారు. ఆడుతూ పాడుతూ నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు సత్తిపిండిని ఒకరికి ఒకరు అందించుకొని బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.